రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

Bhavani Publication Trust
APTEL/2001/5268
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 361 | హైదరాబాద్ | శనివారం 14 డిసెంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

## గాంధేయ మార్గంలోనే ఆందోళన చేయండి రైతులకు సుప్రీంకోర్ట్ సూచన



3

## ఫోర్బ్స్ జాబితాలో ముగ్గురు భారతీయ మహిళలు



3

## రాజ్యాంగంపై వాడీవేడి చర్చ





# జైల్లో పుష్ప

## బెయిల్ వచ్చినా అల్లు అర్జున్ విడుదల వాయిదా!

సంధ్య థియేటర్ తొక్కిసలాట

ఘటనలో అరెస్టు

గంటసేపు విచారించిన పోలీసులు

గాంధీలో వైద్యపరీక్షలు..

నాంపల్లి కోర్టులో హాజరు

14 రోజుల రిమాండ్ విధించిన న్యాయస్థానం

చంచల్‌గూడ జైలుకు..

హైకోర్టుకెళ్లిన నటుడు

నాలుగు వారాలపాటు మధ్యంతర బెయిల్

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

సినిమాలో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ పోలీసులకు చిక్కకుండా సవాలు విసిరే పుష్పరాజ్.. నిజ జీవితంలో మాత్రం జైలుకు వెళ్లాల్సి వచ్చింది. వెండితెరపై 'తగ్గేదేలే' అంటూ మేనరిజం ప్రదర్శించిన నటుడు చట్టం ముందు తగ్గాల్సివచ్చింది. తన సినిమా ప్రీమియర్ షో చూసేందుకు థియేటర్‌కు స్వయంగా వెళ్లి.. తొక్కిసలాటలో ఓ మహిళ మృతికి

- మిగతా 2వ పేజీలో

# మహిళ చనిపోతే కేసు పెట్టరా?

ఒక వ్యక్తిని అరెస్టు చేస్తే ఇంతలా ప్రశ్నిస్తున్నారు?

తల్లి చనిపోయింది..

చావుబతుకుల మధ్య పిల్లాడు

ఆ కుటుంబం పరిస్థితి ఏంటని ఆలోచించారా?

ప్రభుత్వం, పోలీసులు ఏం చేయాలో చెప్పండి?

అల్లు అర్జున్ కారుపైకి ఎక్కి చేతులు ఊపారు

ఆ తర్వాతే థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది

హంగామా చేయకుంటే ఈ గొడవే ఉండేదికాదు

ఆయన మామ చిరంజీవి, పిల్లనిచ్చిన మామ

కాంగ్రెసోళ్లే.. అర్జున్ భార్య వాళ్లు మా బంధువులే

చర్చా వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి

మంత్రివర్గ విస్తరణపై చర్చించలేదని వెల్లడి



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

"అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసినందుకు ఇంతలా ప్రశ్నిస్తున్నారు కదా? మరి ఒక మహిళ ప్రాణం పోయింది. దానిపై ఒక్క ప్రశ్న కూడా అడగడం లేదు. ఆ మహిళ కుటుంబం పరిస్థితి ఏమిటి? మృత్యువుతో పోరాడుతున్న 9 ఏళ్ల పిల్లాడి పరిస్థితి ఏంటి? ఆస్పత్రి నుంచి బయటికొచ్చాక తల్లి లేకుండా ఎలా బతుకుతాడు? ఇలాంటివాటి గురించి మీరు ఆలోచించడం లేదు కదా?" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హీరోకి సినిమా ఒక వ్యాపారమని, డబ్బులు పెట్టి.. డబ్బులు సంపాదించుకుంటారని వ్యాఖ్యానించారు. అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేసి, అమ్ముకుని డబ్బులు సంపాదించుకుంటారని తెలిపారు. అంతేకానీ, "వాళ్లేమైనా పాకిస్థాన్ బార్డర్‌కు వెళ్లి దేశం కోసం యుద్ధం గెలిచి వచ్చారా? సినిమా తీశారు. పైసలు సంపాదించారు" అని చెప్పారు. దీంట్లో 'మీకు, మాకు ఏం వస్తుంది?' అని రేవంత్ ప్రశ్నించారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'ఇండియా టుడే' చర్చా వేదికలో అల్లు అర్జున్ అరెస్టుపై అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ప్రకారం దేశ ప్రధానికైనా, సామాన్యుడికైనా ఒకే చట్టమని

- మిగతా 2వ పేజీలో

# రూ.1,800 కోట్ల పెండింగ్ నిధులు తక్షణమే విడుదల చేయాలి

ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లు

ఏపీ నుంచి ఇప్పించాలి : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి

(ప్రజాతీర్పు ప్రతినిధి, ఢిల్లీ)

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి రావాల్సిన రూ.1,800 కోట్ల పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను



పార్లమెంట్‌లోని ఆమె ఛాంబర్‌లో పార్టీ ఎంపీలతో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణాలోని వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంటుపై చర్చించారు. తెలంగాణలోని తొమ్మిది జిల్లాలకు ఏటా రూ.450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదల చేయాలని విభజన చట్టంలో పొందుపరిచిన అంశాన్ని గుర్తు చేశారు. ఇందులో భాగంగా

- మిగతా 2వ పేజీలో

# 18 వేల మంది భారతీయులు వెనక్కి!

## జాబితా సిద్ధం చేసిన అమెరికా.. ట్రంప్ అధ్యక్షుడు కాగానే భారత్‌కు పంపించే అవకాశం

(ప్రజాతీర్పు ప్రతినిధి, వాషింగ్టన్)

అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల హామీ మేరకు లక్షలాది మంది అక్రమ వలసదారులను వారి సొంత దేశాలకు పంపించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు అమెరికా నుంచి పంపించాల్సిన 15 లక్షల మంది జాబితాను యూఎస్ ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ) సిద్ధం చేసింది. నవంబర్‌లో విడుదల చేసిన ఈ జాబితాలో 17,940 మంది భారతీయులు ఉన్నారు. తాను అధికారంలోకి వస్తే అక్రమ



వలసదారులను వెనక్కు పంపడానికి అమెరికా చరిత్రలోనే అతి పెద్ద కార్యక్రమాన్ని చేపడతానని

- మిగతా 2వ పేజీలో

## ఆ లాజిక్ ప్రకారం రేవంత్ రెడ్డిని కూడా జైల్లో పెట్టాలి..

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. జాతీయ పురస్కారం అందుకున్న స్టార్‌ను అరెస్టు చేయడం పాలకుల అభద్రతాభావానికి ఇది పరాకాష్ట అని విమర్శించారు. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట బాధితులకు పూర్తిగా సానుభూతి తెలుపుతాను.. కానీ ఘటనలో నిజంగా తప్పు చేసింది ఎవరని కేటీఆర్ ప్రశ్నించారు. ఘటనకు నేరుగా బాధ్యుడు కానీ అల్లు అర్జున్‌ను సాధారణ నేరగాడిలా ట్రీట్ చేయడం సరికాదని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ తీవ్ర చర్యను ఖండిస్తున్నానని తెలిపారు. హైడ్రా కూల్చివేతలతో ఇద్దరి చావుకు బాధ్యుడైన రేవంత్ రెడ్డిని కూడా ఇదే లాజిక్‌తో అరెస్టు చేయాలని సూచించారు.

## అర్జున్ అరెస్టు సమ్మతం కాదు : వైఎస్ జగన్

(ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి)



అల్లు అర్జున్ అరెస్టును వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం జగన్ ఖండించారు. తొకిసలాటలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్ల ఆ కుటుంబానికి జరిగిన నష్టం ఎవరూ తీర్చలేనిదని ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఈ ఘటనపై అల్లు అర్జున్ విచారాన్ని వ్యక్తంచేసి, ఆమె కుటుంబానికి అండగా ఉంటానని బాధ్యతాయుతంగా వ్యవహ రించారని గుర్తుచేశారు. ఘటనకు నేరుగా అతడిని బాధ్యుడిని చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.



## రాజ్యసభలో చైర్మెన్ x ప్రతిపక్షనేత

ధన్కర్, ఖర్గే మధ్య మాటల యుద్ధం

నేను రైతు బిడ్డను.. నేను రైతు కూలీ కొడుకును

అవిశ్వాస తీర్మానంపై చర్చకు ప్రతిపక్షం పట్టు

(ప్రజాతీర్పు ప్రతినిధి, ఢిల్లీ)

రాజ్యసభలో శుక్రవారం గందరగోళం నెలకొంది. చైర్మెన్ జగదీప్ ధన్కర్, ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే మధ్య మాటల యుద్ధం కొనసాగింది. అవిశ్వాస తీర్మానంపై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. వాయిదా తీర్మానాలను స్వీకరించాలని కోరాయి. ఆ సమయంలో చైర్‌లో ఉన్న చైర్మెన్ ధన్కర్ మాట్లాడుతూ గడిచిన 30 ఏండ్లలో ఎన్ని సార్లు రూల్ 267 వాడారో తనకు తెలుసని అన్నారు. మీ విజ్ఞతకే ఈ విషయాన్ని వదిలి వేస్తున్నట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో రూల్ 267 కింద వాయిదా తీర్మానాలను ఇచ్చినట్టు ధన్కర్ పేర్కొన్నారు. అయినా ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. చైర్మెన్ ధన్కర్ సీరియస్ అయ్యారు. నేను రైతు బిడ్డనని, ఎలాంటి బలహీనతను ప్రదర్శించబోనని అన్నారు. ఈ దేశం కోసం ప్రాణాలిస్తాను, ఓ రైతు బిడ్డ ఎలా ఈ స్థానంలో కూర్చున్నారన్న విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. మీ వెకిలి చేష్టలు అందరికీ తెలుసని, కానీ నేటి రైతు కేవలం పంటపొలాలకే పరిమితం కాదని తెలిపారు. రూల్స్ చదువుకోవాలని, ఒకవేళ మోషన్ మూవ్ చేస్తే అది 14 రోజులు పడుతుందని అన్నారు. మీరు టైం తీసుకుని వచ్చి చర్చించండి, లేదంటే నేనే మీవద్దకు వచ్చి చర్చిస్తానని తెలిపారు. ఆ సమయంలో ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే, ధన్కర్ మధ్య మళ్లీ మాటలు పెరిగాయి. మీరు రైతు బిడ్డ అయితే, నేను ఓ రైతుకూలీ కొడుకునని ఖర్గే అన్నారు. రైతు బిడ్డను అవమానిస్తున్నట్టు మీరు ఆరోపిస్తున్నారని, కానీ నేను ఓ కూలీ

- మిగతా 2వ పేజీలో



# 18 వేల మంది భారతీయులు వెనక్కి!

(మొదటి పేజీ తరువాయి)

ట్రంప్ హామీ ఇచ్చారు. జనవరి 20న ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆ తర్వాత అక్రమ వలసదారులను సొంత దేశాలకు పంపించే చర్యలను అమెరికా ప్రభుత్వం చేపట్టే అవకాశం ఉంది. కాగా, ప్యూ రిసెర్చ్ సెంటర్ అనే సంస్థ డాటా ప్రకారం అమెరికాలో 7.25 లక్షల మంది భారతీయులు అక్రమంగా నివసిస్తున్నారు. అమెరికాలోని అక్రమ వలసదారుల్లో మెక్సికో, ఎల్ సాల్వడర్ దేశాలకు చెందిన వారి తర్వాత భారతీయులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో 90 వేల మంది భారతీయులు అక్రమంగా అమెరికా సరిహద్దు దాటే ప్రయత్నంలో భద్రతా సిబ్బందికి చిక్కారు.

### భారత్‌ను 'సహకరించని దేశం'గా పేర్కొన్న ఐసీఈ

అక్రమ వలసదారులను దేశం నుంచి పంపేందుకు భారతీయ వ్యవస్థల నుంచి ఆలస్యం జరుగుతున్నదని పేర్కొన్న యూఎస్ ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ).. భారత్‌ను 'సహకరించని దేశం' విభాగంలో చేర్చింది. అమెరికా నుంచి అక్రమ వలసదారులను వారి సొంత దేశాలకు పంపే క్రమంలో సహకరించని, వారిని దేశంలోకి అనుమతించని దేశాలను ఈ జాబితాలో ఐసీఈ చేరుస్తున్నది. ఇప్పటివరకు భారత్, చైనా, పాకిస్థాన్ సహా 15 దేశాలను ఈ జాబితాలో చేర్చింది.

### అందని ద్రాక్షలా హెచ్-1బీ వీసాలు

అమెరికాలో ఉద్యోగం చేసేందుకు ఇతర దేశాలకు చెందిన నిపుణులకు ఇచ్చే హెచ్-1బీ వీసాలు భారీగా తగ్గిపోతున్నాయి. ఈ వీసాల కోసం అమెరికాలోని కంపెనీలు ముందుగా పిటిషన్లు పెట్టుకుంటే ప్రభుత్వం ఆమోదం తెలుపుతుంది. గత కొన్నేండ్లుగా భారతీయ ఐటీ కంపెనీలకు హెచ్-1బీ వీసా అప్రూవల్స్ తగ్గిపోతున్నాయి. అమెరికాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఏడు ప్రముఖ భారతీయ ఐటీ కంపెనీలకు 2015 ఆర్థిక సంవత్సరంలో 14,792 హెచ్-1బీ వీసాలకు ఆమోదం రాగా, 2024 ఆర్థిక సంవత్సరంలో కేవలం 7,299 మాత్రమే వచ్చాయి.అధికారిక డాటాను విశ్లేషించిన అమెరికాకు చెందిన నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ(ఎన్ఎఫ్ఏపీ) అనే సంస్థ ఈ విషయాన్ని వెల్లడించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో అమెరికా ఇచ్చిన మొత్తం హెచ్-1బీ వీసా అప్రూవల్స్‌లో ఏడు ప్రధాన భారతీయ సంస్థలకు దక్కింది కేవలం 5.2 శాతం మాత్రమే. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత తిరస్కరణ శాతం భారీగా పెరిగే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. దీంతో హెచ్-1బీ వీసాలు మరిన్ని తగ్గే అవకాశం ఉంది.

# అప్పుడు అరచేతిలో వైకుంఠం చూపిస్తే.. ఇప్పుడు కైలాసం చూపిస్తున్నారు.. చంద్రబాబు పాలనపై వైఎస్ షర్మిల సెటైర్లు



కూటమి ప్రభుత్వ సారథ్యంలో చంద్రబాబు నాయుడు అర్ధ సంవత్సర పాలన పూర్తిగా "అర్ధ రహితం"గా ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఆరు నెలల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కులేదని.. మ్యానిఫెస్టోలో పెట్టిన 60 హామీలు పత్తాకు లేవని అన్నారు. మూడు సిలిండర్లలో ఈ ఏడాది సింగిల్ సిలిండర్ తో మమ అనిపించారని పేర్కొన్నారు. 3 వేల నిరుద్యోగ భృతి ఊసే లేకుండా చేశారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు అవిగో , ఇవిగో అంటున్నారు.. స్కూల్ కి వెళ్ళే ప్రతి బిడ్డకు 15 వేలు ఇస్తామని తల్లులకు పంగనామాలు పెట్టారని అన్నారు. రైతుకి 20 వేల సాయం చేసే పథకం అన్నదాత సుఖీభవను దుఃఖీభవ చేశారని విమర్శించారు. ప్రతి నెల 1500 రూపాయలు ప్రతి ఆడబిడ్డకు ఇస్తామన్నారని.. ఆడబిడ్డ నిధి ఎక్కడో అడ్రెస్ లేదని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఎప్పుడూ అంటే పండుగలు, పబ్బాల పేరు చెప్పి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. జూన్ 12 న తొలి సంతకం పెట్టిన %ఙూజ% నోటిఫికేషన్ కే ఇప్పటికీ దిక్కులేదని.. ఉచిత ఇసుక పథకంలో ఉచితం ఎక్కడా లేదని చెప్పారు బాబు 6 నెలల పాలన ఎలా ఉందో సోషల్‌మీడియా వేదికగా వివరించారు. "మండలానికి 3 మద్యం షాపులు.. 30 బెల్టు షాపులు. అభివృద్ధిలో 3 మాటలు%ొా% 30 గ్రాఫిక్స్ డిజైన్లు".. మొదటి 5 ఏళ్లలో అరచేతిలో వైకుంఠం చూపిస్తే.. ఇప్పుడు మళ్ళీ అదే చేతిలో కైలాసం చూపిస్తున్నారని షర్మిల సెటైర్ వేశారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కాస్త " బాబు షూరిటీ%ొా% వడ్డింపులకు గ్యారెంటీ " లా మారిందని ఎద్దేవా చేశారు. వచ్చిన 6 నెలల్లోనే 17500 కోట్ల రూపాయలు జనం నెత్తిన వేశారని.. క్వాలిటీ మద్యం అంటూనే.. ధరలు పెంచి జనాలను పీల్చి పిప్పి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఆర్థిక భారంపై మా తప్పేం లేదంటూనే జనం నెత్తిన మోపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు సంగతి ఏంటి అని అడిగితే.. చంద్రబాబు ఇప్పటికీ చెప్తున్న సమాధానం..రాష్ట్రం వెంటిలేటర్ పై ఉంది.. వైసిపి వాళ్ళు 5 ఏళ్లు అడవి పందుల్లా మేశారు. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. గాడిలో పెట్టాలి అంటున్నారని వైఎస్ షర్మిల తెలిపారు. వైసీపీ 5 ఏళ్ల పాలన దోపిడీ పాలన. దొంగల పాలన అనేది నిజమేనని అన్నారు. నేల, నీరు, ఖనిజం , ఒకటేంటి.. కన్ను పడిందల్లా కాజేశారని విమర్శించారు. వాళ్ళు తిన్నారు కాబట్టే.. జనాలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించారు కాబట్టే 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. మీరేదో ఉద్ధరిస్తారని మీకు పట్టం కడితే మీరు చేసేది ఏంటని ప్రశ్నించారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని గాడిలో పెడుతూనే ఉంటారా? ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టరా? అని నిలదీశారు. ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తూ.. గత ప్రభుత్వ తప్పిదాలను అడ్డుపెట్టుకుంటూ.. 6 నెలలు కాలయాపన చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ 4.0 ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ ముగిసింది బాబు అని సూచించారు.

# జైల్లో పుష్ప

(మొదటి పేజీ తరువాయి)

కారణమయ్యారన్న ఆరోపణలపై నమోదైన కేసులో సినీ నటుడు అల్లు అర్జున్‌ను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అనంతరం ఆయనను కోర్టులో హాజరుపరచగా.. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. అయితే ఆ వెంటనే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసినా.. ఆ పత్రాలు సకాలంలో జైలుకు చేరకపోవడంతో అల్లు అర్జున్ విడుదల వాయిదా పడింది. కోర్టు ఉత్వర్వులు అప్‌లోడ్ చేసేసరికి రాత్రి 10.30 గంటలు దాటిపోవడంతో ఆయనను శనివారం ఉదయం విడుదల చేస్తామని జైలు అధికారులు ప్రకటించారు. దీంతో రాత్రంతా ఆయన జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కాగా, అల్లు అర్జున్ అరెస్టు దగ్గర్నుంచి రాత్రి విడుదల వాయిదా పడేదాకా రోజంతా హైడ్రామా నడిచింది. ఆయన అరెస్టు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పలువురు సినీ ప్రముఖులు అల్లు అర్జున్‌కు సంఘీభావం ప్రకటించగా.. అరెస్టును ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీతోపాటు ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పుబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. తెల్లవారితే పుష్ప-2 సినిమా విడుదలవుతుందనగా.. ఈ నెల 4వ తేదీ రాత్రి హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ప్రీమియర్ షో వేయడం, ఆ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో దిల్‌సుక్‌నగర్‌కు చెందిన రేవతి(35) మృతి చెందడం, ఆమె కుమారుడు శ్రీతేజ్ (13) అపస్మారక స్థితికి చేరుకొని చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. వీరితోపాటు తొక్కిసలాటలో మరికొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనకు థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యంతోపాటు.. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రీమియర్ షో వీక్షించడానికి హీరో అల్లు అర్జున్ రావడం కూడా కారణమని పోలీసులు భావించారు. ఈ మేరకు ఆయనపై 105 (హత్య కిందకు రాని ప్రాణ నష్టం ), 118(1) (ప్రమాదకరంగా వ్యవహరించడం, వేరే వ్యక్తులు గాయపడేందుకు కారణం కావడం) రెడ్‌విత్ 3(5), నాన్‌న్ బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసి ఏ11గా చేర్చారు. అల్లు అర్జున్ నేరుగా థియేటర్‌లోకి వెళ్లకుండా,



బయట క్రిస్టల్ హోటల్ నుంచి ఓపెన్ టాప్ కారులో అభిమానులకు అభివాదం చేసుకుంటూ రావడంతో ఒక్కసారిగా వందలాది అభిమానులు ఆయనవైపు చొచ్చుకొని రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో మహిళ మృతి చెంది, ఆయన కొడుకు తీవ్ర గాయాలపాలయ్యారని సెంట్రల్ జోన్ డీసీపీ మీడియా సమావేశంలో వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు.. ఇటీవల థియేటర్ భాగస్వామి ఎం.సందీప్, మేనేజర్ నాగరాజు, బాల్కనీ ఇన్‌చార్జి విజయ్ చందర్‌లను అరెస్టు చేశారు. కేసులో ఏ11గా ఉన్న అల్లు అర్జున్ శుక్రవారం ఇంట్లోనే ఉన్నట్లు తెలుసుకున్న చిక్కడపల్లి పోలీసులు 11:30కు జూబ్లీహిల్స్‌లోని నివాసంలో అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో అల్లు అర్జున్‌తోపాటు ఆయన తండ్రి అల్లు అరవింద్ సైతం పోలీసుల కారులోనే మధ్యాహ్నం 12:30కు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఆయనను పీఎసకు తరలిస్తుండగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పీఎస్ వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### గంటపాటు విచారించి స్టేట్‌మెంట్ రికార్డు..

అల్లు అర్జున్‌ను పీఎసలోకి తీసుకువెళ్లిన తర్వాత ఎవరినీ లోనికి రాకుండా పోలీసులు గేట్లు మూసివేశారు. డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, ఏసీపీ రమేష్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ ఆధ్వర్యంలోని బృందం సుమారు గంటపాటు ఆయనను విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఓవైపు ప్రశ్నిస్తూనే రిమాండ్ రిపోర్ట్‌ను తయారు చేశారు. మధ్యాహ్నం 1:30కు అల్లు అర్జున్‌ను అరెస్టు చేసినట్లు పోలీసులు ప్రకటించారు.

'పుష్ప అరెస్టు' అంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ కావడంతో అభిమానులు పెద్ద ఎత్తున చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఆయన్ను చూసేందుకు అభిమానులతోపాటు.. స్థానిక ప్రజలు ఎగబడ్డారు. దాంతో ఆ ప్రాంతమంతా అభిమానులతో కిక్కిరిసిపోయింది. అల్లు అర్జున్‌ను విచారిస్తున్న క్రమంలో ఆయన తండ్రి అల్లు అరవింద్, సినీ నిర్మాత దిల్ రాజు, అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డిని మాత్రమే లోపలికి రానిచ్చారు. ఆయన సోదరుడు అల్లు శిరీష్, కోల శ్రీకాంత్ అనే స్నేహితుడు పీఎసకు చేరుకోగా వారిని పోలీసులు లోపలికి అనుమతించలేదు. దీంతో వారు వెనుదిరిగి వెళ్లిపోయారు. కాగా, మధ్యాహ్నం 2:15 గంటలకు అల్లు అర్జున్‌ను వైద్య పరీక్షల నిమిత్తం పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ రాజు ఆధ్వర్యంలో బీపీ, షుగర్, కొవిడ్ వంటి వైద్య పరీక్షలు పూర్తయిన అనంతరం భారీ బందోబస్తు నడుమ 3:10 గంటలకు నాంపల్లి కోర్టుకు తీసుకొచ్చి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. సుమారు 45 నిమిషాలపాటు ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం సాయంత్రం 4:00 గంటలకు అల్లు అర్జున్‌కు 14 రోజులు రిమాండ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. అల్లు అర్జున్‌ను నాంపల్లి న్యాయస్థానంలో హాజరుపరిచిన క్రమంలో హైదరాబాద్ అడిషనల్ సీపీ విక్రమ్‌సింగ్ మాన్ కోర్టులోనే ఉండి పోలీస్ భద్రత, బందోబస్తును పర్యవేక్షించారు.

### చంచల్‌గూడ జైలు వద్ద భారీ బందోబస్తు..

హైదరాబాద్ పోలీస్ ఉన్నతాధికారులు అల్లు అర్జున్ అరెస్టును ప్రకటించడంతో చంచల్‌గూడ జైలు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రూ.1,800 కోట్ల పెండింగ్ నిధులు తక్షణమే విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

2019-20, 2021-22, 2022-23, 2023-24 ఫైనాన్షియల్ ఇయర్‌లకు సంబంధించిన గ్రాంటు ఇప్పటి వరకు విడుదల కాలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నాలుగేండ్లకు కలిపి పెండింగ్‌లో ఉన్న మొత్తం రూ.1,800 కోట్ల గ్రాంటును తక్షణమే విడుదల చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్ భవన్, లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జ్యుడీషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రికి తెలిపారు. ఆయా సంస్థల విభజన పూర్తయ్యే వరకు నిర్వహణకైన రూ.703.43 కోట్లను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని, అందులో ఏపీ వాటా రూ.408.49 కోట్లను తెలంగాణకు చెల్లించాల్సి ఉందని అన్నారు. ఆ మొత్తం చెల్లింపునకు ఏపీ సమ్మతించిందని, కేంద్ర హోం శాఖ సైతం ఆ మొత్తం తెలంగాణకు చెల్లించాలని ఏపీకి లేఖలు రాసిందని సీఎం వివరించారు. అయినప్పటికీ ఇప్పటి వరకు ఏపీ ఆ మొత్తాన్ని తెలంగాణకు చెల్లించ లేదని, రూ.408.49 కోట్లను వడ్డీతో సహా తెలంగాణకు చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఏపీ, తెలంగాణ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుంచి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్షంగా ఆదేశాలు ఇచ్చిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీవ్ర నిరసన తెలిపినా పట్టించుకోలేదని, ఈ విషయంపై మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులన్నింటినీ 2014-15లో కేవలం ఏపీకే కేంద్ర ప్రభుత్వం కేటాయించిన విషయాన్ని నిర్మలా సీతారామన్‌కు సీఎం గుర్తు చేశారు. విభజన చట్టంలోని జనాభా ప్రాతిపదికన ఆ మొత్తంలో ఏపీ నుంచి తెలంగాణకు రూ.495.20 కోట్లు సర్దుబాటు చేయాల్సి ఉందన్నారు. అకౌంటెంట్ జనరల్, ఏపీ ప్రభుత్వానికి తాము పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆ మొత్తాన్ని తెలంగాణకు సర్దుబాటు చేయడం లేదని కేంద్ర మంత్రి నోటీసుకు తెచ్చారు. ఈ విషయంలో జోక్యం చేసుకొని తెలంగాణకు రావాల్సిన నిధులు ఇప్పించాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు.

# రాజ్యసభలో చైర్మెన్ x ప్రతిపక్షనేత

(మొదటి పేజీ తరువాయి)



బిడ్డను అని మీకు చెబుతున్నానని ఖర్గే అన్నారు. మీరు చేసే ప్రశంసలు వినడానికి మేం సభకు రాలేదని ఖర్గే పేర్కొన్నారు. మీరు ఎటువంటి ప్రశంసలు వినాలనుకుంటున్నారో తనకు తెలుసని ధన్కర్ కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీ వ్యవహరిస్తున్న తీరు తనను వ్యక్తిగతంగా బాధకు గురిచేస్తోందని ధన్కర్ అన్నారు. తనకు వ్యతిరేకంగా తీర్మానం తీసుకురావడం తప్పు కాదు అని, కానీ రాజ్యాంగ వ్యతిరేకంగా ఆ ప్రక్రియ సాగుతోందని అన్నా రు. ప్రతి రోజు చైర్మెన్‌పై ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. తన ఛాంబర్‌కు వచ్చి మాట్లా డాలని, అధికార, ప్రతిపక్ష నేతలతో చర్చకు సిద్ధంగా ఉన్నట్లు ధన్కర్ తెలిపారు. ఆందోళన కొనసాగడంతో సభ సోమవారానికి వాయిదా పడింది.

# మహిళ చనిపోతే కేసు పెట్టరా?

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. రాజ్యాంగంతో చెలగాటమాడితే ఎవరైనా జైలుకు వెళ్లాల్సిందేనని హెచ్చరించారు. పుష్ప-2 సినిమా విడుదల రోజు ముందస్తు ప్రదర్శన (బెనిఫిట్ షో)కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆ ప్రదర్శనకు రూ.300 టికెట్‌ను రూ.1300కు పెంచుకునే వెసులుబాటు కల్పించింది. ఆ ప్రదర్శన సమయంలో థియేటర్ వద్ద ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు లేకుండానే హీరో అల్లు అర్జున్ అక్కడికి వెళ్లారు. తొక్కిసలాట జరిగింది. ఒక మహిళ చనిపోయింది. ఆమె కొడుకు 13 రోజులుగా ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ ఘటనలో పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. థియేటర్ యాజమాన్యంతోపాటు పలువురిని అరెస్టు చేశారు. పదిరోజుల తర్వాత అల్లు అర్జున్ ఇంటికి పోలీసులు వెళ్లారు. అరెస్ట్ చేసి, కోర్టులో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఇదంతా చట్ట ప్రకారమే జరిగింది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదంతా పక్కన పెడితే, ఆ ఘటనలో ఒక నిండు ప్రాణం పోయిందని గుర్తించాలన్నారు. ఒక మహిళ చనిపోయిన తర్వాత కూడా కేసులు పెట్టకపోతే ప్రజలెలా ఊరుకుంటారని ప్రశ్నించారు. తమ పాలనలో సినిమా హీరోకు ఒక రాజ్యాంగం, సామాన్యుడికి మరో రాజ్యాంగం.. అనే చర్చ మొదలవుతుందని చెప్పారు. నేరం చేసిందెవరన్నదే ముఖ్యమని, వాళ్లు సినిమా హీరోలా? రాజకీయా నేతలా? అన్నది తమకు అనవసరమని తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే అన్నారు. "అల్లు అర్జున్ కారులో థియేటర్‌కి



వెళ్లి సినిమా చూసి వెళ్లిపోతే సమస్యే ఉండేది కాదు. అలా కాకుండా కారెక్కి అభివాదాలు చేస్తూ, అభిమానుల్లో గందరగోళం సృష్టించారు. దీనివల్లే అక్కడ పరిస్థితి అదుపు తప్పింది. తొక్కిసలాట జరిగింది. అల్లు అర్జున్‌ను ఈ కేసులో ఏ11గా పేర్కొన్నారు. అయినా ఒక మహిళ మరణానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? తొమ్మిదేళ్ల బాబు చావు బతుకులతో పోరాడుతున్నాడు. ఇందులో ప్రభుత్వం, పోలీసుల బాధ్యత ఏదో మీరే చెప్పండి. ఇది అల్లు అర్జున్ చిత్రం. ఆయన కావాలంటే స్టూడియోలో లేదా ఇంట్లో ప్రతేక ప్రదర్శన వేయించుకొని చూడొచ్చు. అలాకాకుండా ప్రజల్లోకి వెళ్లి చూడాలంటే పోలీసులకు సమాచారమివ్వాలి. ఎలాంటి సమాచారం లేకుండా నేను ఏదైనా కార్యక్రమానికి హాజరైతే, అక్కడ ఏమైనా జరిగితే.. నాపైనా కేసు నమోదు చేసే అవకాశం ఉంది" అని రేవంత్ అన్నారు.

### చిన్నప్పటి నుంచే తెలుసు..

అల్లు అర్జున్ తనకు చిన్నప్పటి నుంచే తెలుసని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆయన మేనమామ చిరంజీవి కాంగ్రెస్ నేత అని, అర్జున్‌కు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్‌రెడ్డిది కూడా కాంగ్రెస్ కుటుంబమేనని గుర్తుచేశారు. చంద్రశేఖర్‌రెడ్డి తరఫున అల్లు అర్జున్ తనకు బంధువే అవుతారన్నారు. అయినప్పటికీ చుట్టరికం, బంధాలతో పట్టింపు లేదని, ఈ వ్యవహారంలో పోలీసులు చట్టాన్ని అమలు చేశారని చెప్పారు. మరో ప్రశ్నకు సమాధానమిస్తూ చట్ట ప్రకారం ఎవరైనా ఆందోళనలు చేయొచ్చని, అయితే అనుమతి లేకుండా ఆందోళనకు దిగితే జైలుకు వెళ్లాల్సిందేనని హెచ్చరించారు. మీడియా సమావేశంలో అల్లు అర్జున్ తెలంగాణ సీఎం పేరు మరిచిపోయారనే అరెస్టు చేశారంటూ వార్తలు వస్తున్నాయని అడగ్గా.. అవన్నీ ఊహాగానాలేనని రేవంత్ పేర్కొన్నారు. అలాగే, తాను వ్యక్తిగతంగా సూపర్ స్టార్ కృష్ణ అభిమానినని, ఆయనిప్పుడు లేరని రేవంత్ చెప్పారు. ఇప్పుడు ఉన్నవాళ్లలో ఏ హీరో అంటే ఇష్టమని యాంకర్ అడగ్గా.. తానే ఒక స్టార్ అని, స్వయంగా స్టార్‌గా ఎదిగానని బదులిచ్చారు.

### అప్పుడు రాజుల తల్లి.. ఇప్పుడు కిసాన్ తల్లి..

"బీఆర్ఎస్ హయాంలో పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహం రాజుల తల్లిలా ఉండేది. మేం ఆవిష్కరించిన విగ్రహం రైతుల తల్లి. మేం రైతు బిడ్డలం కాబట్టి కిసాన్ తల్లిని రూపొందించుకున్నాం" అని రేవంత్ తెలిపారు. విగ్రహంలోని చెయ్యి.. కాంగ్రెస్ గుర్తును పోలి ఉందన్న విమర్శలను ఆయన కొట్టిపారేశారు.

# గాంధేయ మార్గంలోనే ఆందోళన చేయండి

## రైతులకు సుప్రీంకోర్ట్ సూచన



సరిహద్దు వద్ద నిరసనకు దిగిన రైతులు హింసాత్మక చర్యలకు దిగకుండా గాంధేయ మార్గాన్ని అనుసరించాలని సుప్రీంకోర్టు కోరింది. రైతుల డిమాండ్ల సాధనకు 17 రోజులుగా దీక్ష చేస్తున్న జగ్జీత్ దల్లేవాల్‌కు తక్షణం వైద్య సహాయం అందించాలని కేంద్రం, పంజాబ్ ప్రభుత్వాలను ఆదేశించింది. పంజాబ్-హర్యానా సరిహద్దు వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న దల్లేవాల్ వద్దకు ప్రభుత్వ ప్రతినిధులను పంపించాలని జస్టిస్‌లు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. అతనికి వైద్య సహాయం అందించాలని, నిరాహార దీక్ష కారణంగా అతని ప్రాణాలకు ముప్పు ఉన్నందున దీక్ష విరమణకు ఒప్పించాలని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో అతడిని బలవంతం చేయకుండా ఒప్పించాలని సూచించింది. సుప్రీం కోర్టు ఒక ఉన్నత స్థాయి కమిటీని వేసిందని, ఆందోళన చేస్తున్న రైతులతో అది చర్చించి, తన సిఫార్సులను న్యాయస్థానానికి అందజేస్తుందని, దానిని తాము ప్రభుత్వం ముందు ఉంచుతామని న్యాయస్థానం తెలిపింది. రైతులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని సూచించింది.

## పేపర్ లీక్ వదంతులపై పరీక్షా కేంద్రం వద్ద నిరసన.. ఒక అభ్యర్థి చెంపపై కొట్టిన కలెక్టర్



పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రం లీక్ అయ్యిందని అభ్యర్థులు ఆరోపించారు. ఒక పరీక్షా కేంద్రం వద్ద నిరసన చేపట్టారు. అక్కడకు చేరుకున్న జిల్లా కలెక్టర్ ఒక అభ్యర్థి చెంపపై కొట్టారు. అలాగే నిరసనకారులను తరిమేందుకు ప్రయత్నించారు. బీహార్ రాజధాని పాట్నాలో ఈ సంఘటన జరిగింది. గ్రూప్ ఏ, బీ పోస్టుల భర్తీ కోసం బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) జాయింట్ ప్రిలిమినరీ పోటీ పరీక్ష శుక్రవారం జరిగింది. ఆ రాష్ట్రంలోని 945 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు సుమారు ఐదు లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. కాగా, పాట్నాలోని ఒక పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు నిరసనకు దిగారు. పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందని, ప్రశ్నాపత్రాల పంపిణీలో జాప్యం జరిగిందని, ఆ కేంద్రంలో నిర్వహణ లోపం ఉందని ఆరోపించారు. 200 మందికిపైగా అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 175 ప్రశ్నాపత్రాలు అందించడంపై ప్రశ్నించారు. పేపర్ లీక్ అంశాన్ని లేవనెత్తిన తమను ఎగ్జామ్ సిబ్బంది బెదిరించినట్లు ఆరోపించారు. అయితే అభ్యర్థుల ఆరోపణలను బీపీఎస్సీ ఛైర్మన్ ఖండించారు. మరోవైపు పాట్నా జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ సింగ్ ఆ పరీక్షా కేంద్రం వద్దకు చేరుకున్నారు. ఒక అభ్యర్థి చెంపపై ఆయన కొట్టారు. అలాగే నిరసన చేస్తున్న అభ్యర్థులను అక్కడి నుంచి తరిమేందుకు ప్రయత్నించారు.

## కన్నడ నటుడు దర్శన్‌కు బెయిల్

కన్నడ నటుడు దర్శన్ తూగుదీపకు కర్ణాటక హైకోర్టు శుక్రవారం బెయిలు మంజూరు చేసింది. ఆయనతోపాటు ఆయన స్నేహితురాలు పవిత్ర గౌడ, మరో ఏడుగురు నిందితులు కూడా బెయిలును పొందారు. రేణుక స్వామి హత్య కేసులో వీరికి ఈ ఉపశమనం లభించింది.

# రాజ్యాంగంపై వాడీవేడి చర్చ



భారత రాజ్యాంగ 75 ఏండ్ల ప్రయాణంపై లోక్‌సభలో మొదటి రోజు చర్చ వాడీవేడిగా సాగింది. శుక్రవారం రాజ్యాంగంపై చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్షాల పరస్పర విమర్శలతో సభ రెండుసార్లు వాయిదా పడింది. రాజ్యాంగాన్ని ప్రతిపక్ష నేతలు జేబుల్లో పెట్టుకుంటారని, ఇది వారి పూర్వీకుల నుంచి నేర్చుకున్నారని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. బీజేపీ మాత్రం రాజ్యాంగాన్ని ఎప్పుడూ శిరసావహిస్తుందని, వ్యవస్థల స్వతంత్రత, స్వయంప్రతిపత్తితో ఎన్నడూ ఆడుకోలేదని పేర్కొన్నారు. తర్వాత మాట్లాడిన ప్రియాంక గాంధీ.. 'భారత సంవిధాన్' అంటే 'సంఘ్ విధాన్' కాదని ప్రధాని మోదీ అర్థం చేసుకోలేదని ఆరోపించారు.

## ఉక్రెయిన్‌పై క్రూయిజ్ క్షిపణులతో రష్యా దాడి



ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భారీ దాడికి పాల్పడింది. రాజధాని కీవ్‌తో పాటు పలు ప్రాంతాలపై డజన్ల కొద్దీ క్రూయిజ్, బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దండెత్తింది. ఉక్రెయిన్ మౌలిక సదుపాయాలు, ముఖ్యంగా విద్యుత్తు వ్యవస్థ లక్ష్యంగా శుక్రవారం విరుచుకుపడింది. 93 క్రూయిజ్, బాలిస్టిక్ క్షిపణులు, 200 డ్రోన్లతో రష్యా దాడులు చేసిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. రష్యా దురాక్రమణ ప్రారంభమైన మూడేండ్ల తర్వాత తమ దేశ విద్యుత్తు వ్యవస్థపై జరిపిన అతిపెద్ద దాడిగా ఆయన పేర్కొన్నారు. అయితే తమ రక్షణ వ్యవస్థలో ఉన్న ఎఫ్-16 విమానాల ద్వారా 11 క్రూయిజ్ సహా 81 క్షిపణులను నేలకూల్చినట్టు చెప్పారు. రష్యా దాడులపై ప్రపంచ దేశాలు తీవ్రంగా స్పందించాల్సిన అవసరం ఉందని, ఉగ్రవాదాన్ని ఆపడానికి ఇదొక్కటే మార్గమని అన్నారు.



## ఫోర్బ్స్ జాబితాలో ముగ్గురు భారతీయ మహిళలు

ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన మహిళల 21వ వార్షిక జాబితాను ఫోర్బ్స్ విడుదల చేసింది. అందులో తమ తమ రంగాల్లో విశేష ప్రతిభను చూపిన ముగ్గురు భారతీయ మహిళలకు స్థానం లభించింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ (28వ ర్యాంక్), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సీఈవో రోషిణీ నాడార్ మల్హోత్రా (81వ ర్యాంక్), భారత్‌లో వ్యక్తిగతంగా అత్యంత సంపన్నురాలిగా నిలిచిన కిరణ్ మజుందార్ షా (91వ ర్యాంక్)లు ఫోర్బ్స్ జాబితాలో చోటు దక్కించుకున్నారు. పరిశ్రమలు, వాణిజ్యం, వినోదం, రాజకీయాలు, దాతృత్వం, విధాన రూపకల్పన ఇలా పలు రంగాలలో తమ ప్రతిభతో ప్రభావవంతంగా నిలిచిన మహిళలను ప్రతి ఏడాది ఎన్నిక చేసి ఫోర్బ్స్ జాబితా విడుదల చేస్తుంది.




## ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు ప్రత్యేకకార్డులు

ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) సభ్యులు త్వరలో తమ ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) డబ్బును సెటిల్‌మెంట్ తర్వాత ఏటీఎంల నుంచి నేరుగా తీసుకోవచ్చు. ప్రస్తుతం (ఈపీఎఫ్ఓ) ఖాతాదారులు ఆన్‌లైన్‌లో తమ క్లెయిముల పరిష్కారానికి 7 నుంచి 10 రోజులు వేచి చూడాల్సి వస్తోంది. సెటిల్‌మెంట్ తర్వాత లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు డబ్బు బదిలీ అవుతోంది. కొత్తగా అమలు చేయనున్న విధానం ప్రకారం ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు తమ పొదుపు మొత్తాన్ని విత్‌డ్రా చేసుకునేందుకు ఏటీఎంలలో ఉపయోగించుకునే విధంగా ఉండే ప్రత్యేక కార్డులు అందజేస్తామని కార్మిక శాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. తమ 7 కోట్ల మందికి పైగా ఖాతాదారులకు బ్యాంకింగ్ వ్యవస్థకు దీటుగా సేవలను కల్పించాలని ఈపీఎఫ్ఓ యోచిస్తున్నట్లు చెప్పారు. ఐటీ మౌలిక సదుపాయాల అభివృద్ధి పైనే ప్రస్తుతం ఈపీఎఫ్ఓ దృష్టి పెట్టినట్లు కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి సుమితా దావ్రా తెలిపారు. ఈపీఎఫ్ఓ వ్యవస్థను బ్యాంకింగ్ వ్యవస్థతో సమానంగా తీర్చిదిద్దుతామని ఆమె తెలిపారు. కొత్త విధానం కింద క్లెయిమ్‌దారులు, లబ్ధిదారులు లేదా బీమా పొందిన వ్యక్తులు ఏటీఎంల ద్వారా తమ డబ్బును తీసుకోవచ్చని ఆమె చెప్పారు. మరణించిన ఖాతాదారుల వారసులకు ఈడీఎల్ఐ పథకం కింద గరిష్ఠంగా రూ.7 లక్షల వరకు సమకూరుస్తామని ఆమె వివరించారు. కొత్త విధానంలో మరణించిన ఈపీఎఫ్ఓ ఖాతాదారుని వారసులు కూడా సెటిల్‌మెంట్ డబ్బును ఏటీఎంల ద్వారా తీసుకోవచ్చని చెప్పారు.



## ఇస్తాంబుల్ విమానాశ్రయంలో చిక్కుకున్న వందలాది భారతీయులు

ముంబైకి వెళ్లే విమాన సర్వీసులలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో ఇస్తాంబుల్ విమానాశ్రయంలో వందలాది మంది ఇండిగో ఎయిర్‌లైన్స్‌కి చెందిన ప్రయాణికులు చిక్కుకుపోయారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి ఇండిగో ఎయిర్‌లైన్స్ క్షమాపణ చెప్పింది. అయితే ఆలస్యానికి కారణాన్ని మాత్రం వివరించలేదు. ఢిల్లీ, ముంబై నుంచి ఇస్తాంబుల్‌కు ప్రతి రోజు చెరో బోయింగ్ 777 విమానాన్ని ఇండిగో నడుపుతోంది. విమానాల ఆలస్యానికి కచ్చితమైన కారణాన్ని ఎయిర్‌లైన్స్ ప్రకటించలేదు. అయితే ప్రమాణికులు మాత్రం 24 గంటలకు పైగా జరుగుతున్న ఆలస్యంపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇస్తాంబుల్ విమానాశ్రయంలో సరైన సౌకర్యాలు లేవని, గురువారం నుంచి తామంతా విమానాశ్రయంలోనే చిక్కుకుపోయామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆహారం లేదు. స్పష్టమైన సమాచారం లేదు. ఏ ప్రతినిధి రాదు. నష్టపరిహారం లేదు. దుర్భరమైన పరిస్థితి అని ఓ ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## జస్టిస్ శేఖర్‌పై అభిశంసన!

### రాజ్యసభలో విపక్షాల నోటీస్



వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్‌పై అభిశంసన తీర్మానం కోసం రాజ్యసభలో విపక్ష పార్టీల ఎంపీలు నోటీసు ఇచ్చారు. శుక్రవారం రాజ్యసభ సెక్రటరీ జనరల్‌ను కలిసి నోటీసును అందజేశారు. కపిల్ సిబల్, దిగ్విజయ్ సింగ్, సాకేత్ గోఖలే, రాఘవ్ చద్దా సహా 55 మంది ప్రతిపక్ష ఎంపీలు ఈ నోటీసుపై సంతకం చేశారు.

# అవసరమైన అవయవానికే మందు

## ఔషధాన్ని తీసుకెళ్లే సూక్ష్మ కణాలు

## అభివృద్ధి చేసిన స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తలు



శరీరంలోని అవసరమైన అవయవానికే నేరుగా ఔషధాన్ని అందించే సూక్ష్మ కణాలను స్విట్జర్లాండ్‌లోని ఈటీహెచ్ విద్యాసంస్థకు చెందిన శాస్త్రవేత్తలు తయారు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు 'అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. సాధారణంగా టాబ్లెట్, ఇంజక్షన్ ద్వారా ఇచ్చే ఔషధం నేరుగా అవసరమైన అవయవానికి వెళ్లకుండా శరీరమంతా ప్రయాణిస్తుంది. ఈ సూక్ష్మ కణాల ద్వారా ఇచ్చే ఔషధం మాత్రం నేరుగా అవసరమైన అవయవానికి అందుతుంది. జింక్ ఆక్సైడ్‌తో శాస్త్రవేత్తలు ఈ మైక్రో పార్టికల్స్‌ను తయారుచేశారు. ఔషధంతో కూడిన ఈ సూక్ష్మ కణాలను ఇంజక్షన్ ద్వారా రక్తంలోకి పంపించి, అల్ట్రాసౌండ్ విధానం ద్వారా బయటినుంచి అవసరమైన శరీర భాగానికి పంపించవచ్చని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. దీని ద్వారా సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, అధిక డోస్ ఇవ్వాల్సిన అవసరం ఉండదని తెలిపారు. క్యాన్సర్, గుండెజబ్బులు ఉన్న రోగులకు ఈ కొత్త సాంకేతికత ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. గుండ్రంగా ఉండే సాధారణ సూక్ష్మ కణాల కంటే పూలలా కనిపించే ఈ సూక్ష్మ కణాలతో ఎక్కువ మోతాదులో ఔషధాన్ని శరీరానికి అందించవచ్చని చెప్పారు.



## సిరిసిల్ల పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల డిసెంబర్ 13**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో పిఓఎంహెచ్ ఎన్ డాక్టర్ అంజలి,పి సి పి ఎన్ టి టి లో తనిఖీ భాగం లో సిరిసిల్ల పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయనైనది. ఈ తనిఖీల్లో భాగంగా ఫారం ఎఫ్ ఆడిట్ లో రిజిస్టర్లను తనిఖీ చేయనైనది. గర్భస్థ పూర్వ పిండ నిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు జరిపిన, అబార్షన్లు జరిపిన స్కానింగ్ నిర్వాహకులపై, హాస్పిటల్ పై చట్ట ప్రకారము చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తూ, నిబంధనలను అనుసరించి పి సి పి ఎన్ డిటి చట్టాన్ని అమలు చేయవలసిన అవసరము( బాలికల రక్షణ) తెలిపినారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నహిమ జోహన్, బాలయ్య హెచ్ ఈ పాల్గొన్నారు.

## అకస్మాత్తుగా ఓ రజకుడు మృతి

### కుటుంబంలో విషాదం

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల/ ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 13**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని రజకుడు అకస్మాత్తుగా మృతి చెందిన సంఘటన శుక్రవారం రోజు చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం పెద్దూరు మల్లయ్య అనే రజకుడు కులవృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇదేకములో శుక్రవారం ఉదయం అతడు బట్టలు ఇస్త్రీ చేసే డబ్బాలోఅకస్మాత్తుగా పడి ఉన్నాడు. గమనించిన స్థానికులు వెంటనే హుటాహుటిన ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు స్థానికులు పేర్కొన్నారు.భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## సిరిసిల్లలో యువతి,యువకులకు ద్విచక్ర వాహన లైసెన్స్ మేళా.

### డిసెంబర్ 19వ తేదీ లోపు సంబంధించిన పోలీస్ స్టేషన్ల పరిదిలో పేరు నమోదు చేసుకోగలరు.

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల అక్టోబర్ 13**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని యువతీ యువకుల కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ద్విచక్ర వాహన లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...డ్రైవింగ్ చేసే వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటుగా ఇన్సూరెన్స్ చాలా ముఖ్యం అని దానికోసం జిల్లా పరిధిలోని డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని వారి కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ద్విచక్ర వాహన లైసెన్స్ మెళ నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని ఆసక్తి గల 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఈ నెల డిసెంబర్ 19 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు (ఎస్ఎస్సి మెమో , ఆధార్ కార్డు ) తో మీ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో పేరు నమోదు చేసుకోవాలని,పెరు నమోదు చేసుకున్న వారికి డ్రైవింగ్ టెస్ట్ లు నిర్వహించి,అందులో అర్హత సాధించిన వారికి తదనంతరం లైసెన్స్ లు జారిచేయడం జరుగుతుందన్నారు.%చీశీవ%.నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ద్విచక్ర వాహన లైసెన్స్ మేళా..

## నూతన ఉపాధ్యాయుని నియమించాలని డీఈఓ కు వినతి పత్రం

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల/ ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 13**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మత ప్రచారం చేసి సస్పెండ్ అయ్యాడు.ఇందుకు నూతన ఇంగ్లీష్ ఉపాధ్యాయిని నియమించాలని గ్రామస్తుల పక్షాన బొమ్మిడి స్వామి,ఏబీవీపీ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ లు డీఈవో జగన్మోహన్ రెడ్డికి ఆయన కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. మూడు రోజుల కింద నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాలలో లింగాల రాజు అనే ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు క్రైస్తవ బైబిలు విద్యార్థులకు పంపిణీ చేసి మత ప్రచారం చేసిన సంఘటన తెలిసిందే.ఇందుకు ఆ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ బోధన యధావిధిగా కొనసాగించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చేయాలని డీఈఓ ను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన డీఈవో నూతన ఉపాధ్యాయిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వీరి వెంట పలువురు గ్రామస్తులు ఉన్నారు.



# జిల్లా లో 26 కేంద్రాలు.. 7163 మంది అభ్యర్థులు

### అధికారులు..
### సిబ్బందికి శిక్షణ పూర్తి
### టీజీపీఎస్సి వెబ్ సైట్ లో అందుబాటులో అభ్యర్థుల హాల్ టికెట్లు

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ -13**



జిల్లాలో గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడలో కలిపి మొత్తం 26 కేంద్రాలు టీజీపీఎస్సి ఏర్పాటు చేసింది. పరీక్షల విధుల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నది. ఇప్పటికే అభ్యర్థుల హాల్ టికెట్లు వెబ్ సైటులో అందుబాటులో ఉంచింది. టీజీపీఎస్సి ఆద్వర్యంలో గ్రూప్-2 నిర్వహణకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇప్పటికే శిక్షణ అందించారు. ఏర్పాట్లు పూర్తి..టీజీపీఎస్సి ఆద్వర్యంలో గ్రూప్-2 నిర్వహణకు అధికారులు జిల్లా వ్యాప్తంగా మొత్తం 26 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటిలో కావాల్సిన సౌకర్యాలు సమకూర్చారు. ఈ పరీక్షకు జిల్లా నుంచి మొత్తం 7163 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. వీరిలో 106 మంది దివ్యంగులు ఉన్నారు. అలాగే డిపార్ట్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లు, అబ్జర్వర్లు 26 చొప్పున నియమించారు.

**ఇవీ కేంద్రాలు..**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగళ్ళపల్లి, శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ తంగళ్ళపల్లి, సెస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గీతానగర్, సిరిసిల్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతానగర్, సిరిసిల్ల, సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పత్తిపాక వీధి సిరిసిల్ల, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యానగర్, సిరిసిల్ల, శ్రీ చైతన్య స్కూల్, భావనారుషి నగర్ సిరిసిల్ల, నారాయణ హై స్కూల్ విద్యానగర్ సిరిసిల్ల, కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాయ్స్) శివనగర్ సిరిసిల్ల, ప్రభుత్వ జూనియర్ కళాశాల అంబేద్కర్ చౌక్ దగ్గర సిరిసిల్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకంపేట సిరిసిల్ల, శ్రీ శివాణి డిగ్రీ కళాశాల సర్దార్ నగర్ సిరిసిల్ల, సాయి శ్రీ జూనియర్ కళాశాల ఓల్డ్ బస్సు స్టాండ్ సిరిసిల్ల, అయ్యప్ప డిగ్రీ కళాశాల అనంత నగర్ సిరిసిల్ల, వికాస్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల సిరిసిల్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెహ్రూ నగర్ సిరిసిల్ల, మహతి డిగ్రీ కళాశాల వాసవి నగర్ సిరిసిల్ల, ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్ సిరిసిల్ల, శ్రీ కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ మెహెర్ నగర్ సిరిసిల్ల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారం మండలం వేములవాడ, ఎస్ఆర్ఆర్ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అగ్రహారం మండలం వేములవాడ, ధార్మిక డిగ్రీ కళాశాల మల్లారం రోడ్ వేములవాడ, వైష్ణవి డిగ్రీ కళాశాల కోరుట్ల రోడ్ వేములవాడ, గౌతం మోడల్ స్కూల్ వేములవాడ, వాగ్దేవి డిగ్రీ కళాశాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా వేములవాడ, వివేకానంద జూనియర్ కళాశాల మల్లారం రోడ్ వేములవాడలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

**అభ్యర్థులకు సూచనలు..**

పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుంది. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తారు. దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించరు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వం చేజారి చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలి. హాల్ టికెట్ పై పాస్పోర్ట్ సైజ్ ఫోటో ముద్రించి తీసుకెళ్ళాలి. ఒకే హాల్ టికెట్ ను పరీక్ష మొత్తం వినియోగించాలి.హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలి. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందు వచ్చి చూసుకోవాలి.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ ఫోన్, పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైసెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదు.చెప్పులు మాత్రమే వేసుకుని రావాలి. షూస్ వేసుకోవద్దు. సెల్ఫోన్ బ్లూటూత్ ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అభ్యర్థులు తీసుకువచ్చినట్లైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు. బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళరాదు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదు. బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ టాటూ వంటివి పెట్టుకోవద్దు.ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలి. మోడల్ ఓ.ఎం.ఆర్ షీట్ల ను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలి. ఓ.ఎం.ఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలి. పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులు పరీక్షా హాల్ ను విడిచి వెళ్లడానికి వీలులేదు.

**గంట ముందే చేరుకోవాలి**

గ్రూప్-2 పరీక్ష రాసే అభ్యర్థులు వారికీ కేటాయించిన కేంద్రానికి నిర్దేశిత సమయానికంటే గంట ముందే చేరుకోవాలి. టీజీ పీఎస్ సి నిబందనలు కచ్చితంగా పాటించాలి. ఆయా పరీక్ష కేంద్రాల్లో ఇప్పటికే సౌకర్యాలు కల్పించాము.




## మాజీ మంత్రులును అక్రమ అరెస్టులు చేయడం కాంగ్రెస్‌కు సిగ్గుచేటు

### అక్రమ అరెస్టులు ఖండించిన కంచర్ల రవి గౌడ్.

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల డిసెంబర్ 13**

నిన్నటి రోజున తాండూరు ఎస్సీ హాస్టల్ సందర్శనకు వెళ్తున్న మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి. సత్యవతి రాథోడ్ మరియు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను వికారాబాద్‌లో అడ్డుకొని అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన కంచర్ల రవి గౌడ్ శుక్రవారం రోజు జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.తను మాట్లాడుతూ బిఆర్ ఎస్ నాయకులు గురుకుల బాట చేపడితే ఈ కాంగ్రెస్ సర్కారు ఉలికిపాటు పడుతుందని. ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థులను పరామర్శించేందుకు వెళితే మాజీ మంత్రులు ఆడబిడ్డలు అని చూడకుండా ఇలా అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడం సరికాదు అని ఇది ముమ్మాటికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రే అని ఆయన అన్నారు.మొన్నటి రోజున వికారాబాద్ జిల్లా తాండూరు ఎస్సీ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ తో 30 మంది విద్యార్థులు అస్వస్థకు గురై అయ్యారని వారి పరిస్థితి ఎలా ఉందో అని తెలుసుకొని పరామర్శించేందుకు వెళు_న్న బి. ఆర్.ఎస్ మాజీ మంత్రులను అడ్డుకొని అరెస్టు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామని విద్యార్థులను పరామర్శించేందుకు వెళితే హాస్టలలోని బండారం బయటపడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతుందని అన్నారు. అందుకే ఇలా అక్రమ అరెస్టులు చేస్తున్నారని. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన పేద విద్యార్థులకు ఆహారం పెట్టలేని పరిస్థితి దౌర్భాగ్యం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని . ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఈ సంవత్సర కాలంలో 50 కి పైగా మరణాలు 700కు పైగా ఫుడ్ పాయిజన్ తొ ఆస్పత్రి పాలయ్యారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద విద్యాశాఖ పెట్టుకున్న ఇంతవరకు నోరు మెదపకపోవడం ఎన్ని ఘటనలు జరిగినా దున్నపోతు మీద వర్షం పడ్డట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని. ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ నాయకులు ఎప్పటికప్పుడు ఈ ప్రభుత్వం చేస్తున్న అన్యాలను అక్రమాలను అరికడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వంనికి పాలన చేయడం చేతకాక ఇలా ఎక్కడికి అక్కడ నిర్బంధించడం అక్రమ అరెస్టు చేయడం చాలా దురదృష్టమని ముఖ్యమంత్రి ప్రకటనలు చేయడం తప్ప వాటి అమలు చేయడంలో పూర్తిగా ఈ ప్రభుత్వం విఫలమైందని అయినా అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో గురుకులాలను వెయ్యికి పెంచి విద్యార్థులను ప్రపంచంతో పోటీపడేలా విద్యతో పాటు మంచి నాణ్యమైన ఆహారాన్ని అందించారని వాటిని అన్నిటినీ ఈ కాంగ్రెస్ తుంగలో తొక్కారు అని .ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ఇలాంటి ఘటనలకు కారణమైన అధికారులను ఉద్యోగాల నుండి తొలగించి వారికి సరైన శిక్ష వేయాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వం న్ని డిమాండ్ చేసారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ . నాయకులుముగ్ధం అనిల్ గౌడ్.నవీన్ కుమార్. కొడం వెంకటేష్. సామల శ్రీకాంత్.ఎండి అక్రమ్.అస్లాం వినయ్ . తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకం ధ్వంసం చేసిన నిందితులను శిక్షించాలి.

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల/ ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 13**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని గోరింటాల గ్రామ సమీపంలో శిలాఫలకం ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీన గోరింటాల గ్రామ సమీపంలో 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేసే శిలాఫలకానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. గిట్టని వ్యక్తులు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనిని ఓర్వలేక ఈ శిలాఫలకాన్ని గురువారం తెల్లవారుజామున ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు.గతంలో ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామ సమీపంలో ఫిబ్రవరి 9వ తేదీన ప్రజా ప్రాంగణం శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని అన్నారు.పోలీసులు తక్షణం నిందితులను గుర్తించి చట్టపరంగా శిక్షించాలన్నారు.నిందితులను పట్టుకోకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కక్షలు పెరగడానికి అవకాశం ఉందన్నారు. నేరస్తులు ఏ స్థాయిలో ఉన్న కేసు నమోదు చేసి జైలుకు పంపాలని అన్నారు.



# ఉత్తమ విద్యే లక్ష్యంగా ఐఐఐటీని తీర్చిదిద్దుతాం.

## మంత్రి సీతక్క.

### మంత్రి సీతక్కకులిస్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 13)**





ఉత్తమ విద్యే లక్ష్యంగా బాసర ఐఐఐటిని తీర్చిదిద్దుతామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా పర్యటనలో భాగంగా ఆర్జీయూకేటీ బాసరను మంత్రి సందర్శించారు. క్యాంపస్ కు చేరుకున్న మంత్రి కి జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైస్ ఛాన్సలర్, విద్యార్థులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం సమావేశ మందిరంలో అధికారులతో కలిసి మంత్రి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వీసి విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న కోర్సులు, భోజన శాల, వసతి గృహాల నిర్వహణ విద్యార్థులకు అందిస్తున్న వసతులు, సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను మంత్రికి వివరించారు. విద్యార్థుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందించాలని, ఫ్యాకల్టీ సరిపడా లేక సిలబస్ పూర్తి కావడం లేదన్నారు. స్టూడెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, అమ్మాయిల కోసం గైనకాలజిస్ట్ ను ప్రత్యేకంగా ఇక్కడే ఉంచాలని కోరారు. స్కాలర్ షిప్స్ లేక సర్టిఫికెట్స్ తీసుకోలేక పోతున్నామని తెలిపారు. బెడ్స్, జనరల్ స్టోర్, కౌన్సిలర్ లు, స్టేడియం, మెస్ కాంట్రాక్టర్ ను మార్చాలని, మెస్ ల సంఖ్యను పెంచాలని కోరారు. ఇంజనీర్ విద్యార్థులకు లాప్టాప్ లు, ఇంటర్నెట్ సదుపాయం వైఫై, లైబ్రరీ లో వివిధ కంపిటేషన్ పుస్తకాలు, క్రీడలకు సంబంధించి పీడి లను ఏర్పాటు చేయాలని విద్యార్థులు మంత్రిని కోరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఉత్తమ విద్యే లక్ష్యంగా ఐఐఐటీ తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. వివిధ అభివృద్ధి పనులకు తక్షణం 1 కోటి రూపాయలను మంజూరు చేస్తున్నట్టు మంత్రి ప్రకటించారు. విద్యార్థులందరిని కలవడం ఆనందంగా ఉందని, బాసర సరస్వతి దేవీ ప్రాముఖ్యతను గుర్తించి అప్పటి ప్రభుత్వం 2008లో ఐఐఐటి ప్రారంభించిందని తెలిపారు. ఆర్జీయూకేటీ బాసరను ఉత్తమ విద్యా సంస్థగా ఎదిగేందుకు అవసరమైన చర్యలను చేపట్టేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలను మెరుగుపరచాలన్న లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రీ ప్రైమరీ నుండి ఉన్నత విద్య వరకు ప్రతిష్టాత్మకమైన పాలసీ తీసుకురాబోతున్నట్లు చెప్పారు. క్యాంపస్ లో దాదాపు 9 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, నాణ్యమైన విద్యానందించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు ఐఐఐటి లో ప్రవేశాలు పొందుతారని, విద్యతోపాటు మెరుగైన వసతి, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. బాసర ఐఐఐటి పూర్వ విద్యార్థులు దేశంలో వివిధ రంగాలలో రానిస్తున్నారని, విద్యార్థులందరూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు, ప్రజాప్రతినిధులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు రామారావు పటేల్, ఎంఎల్ సి లు బాలూరి వెంకట్, దండే విట్టల్, ఆర్డీఓ లు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడివో అశోక్, అధికారులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



## గంభీరావుపేట మండలంలో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

### అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు ఎస్సై శ్రీకాంత్

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల/ గంభీరావుపేట డిసెంబర్ 13**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామ సమీపాన అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.అదే గ్రామానికి చెందిన నాయిని పరుశురాములు,గొర్రె కిషోర్ లు అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా శుక్రవారం రోజు ఇసుక తరలిస్తూ పాటుపడ్డారు.అట్టి వాహనాన్ని పోలీస్ స్టేషన్ తరలించి ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్సై పేర్కొన్నారు. మండలంలో ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.





## ఎల్లారెడ్డిపేట ఈశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 13**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అత్యంత పురాతన ఆలయం అయినటువంటి ఈశ్వరాలయంలో శుక్రవారం అంకురార్పణ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు రాచర్ల హనుమాన్ల శర్మ,వైదిక నిర్వహణ బ్రహ్మశ్రీ వేలేటి పనింద్ర శర్మ రాచర్ల దాయనంద్ శర్మ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.వేద పటణం గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశన, యతీలభ్య ప్రాసన, దీక్షాదరణ, నవగ్రహ యోగిని,వాస్తు క్షేత్రపాలక, సర్వతో భద్ర మంటపారాధన అగ్ని ప్రతిష్ట అవహిత దేవతా హవనం నీరాజనం కార్యక్రమాలు ఆలయ పూజారి నిర్వహించారు. సాయంత్రం ప్రదోషకాలపూజ, మూల మంత్ర హవనం, జలాదివాసం, రాజోపచారాలు మంగళహారతిలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తుకోటికి ఆలయ అర్చకులు రాచర్ల హనుమాన్ల శర్మ తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈనెల 15వ తేదీ ఆదివారం ఉదయం 4:10 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట, ఉదయం 8 50 నిమిషములకు ధ్వజస్తంభ ప్రతిష్ట,శిఖర ప్రతిష్ట మహోత్సవం జరుపబడునని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ప్రముఖ వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రూప్- 2 అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కీలక సూచనలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 13**



పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే ఉదయం 9 గంటల 30 నిమిషాలకు, మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసి వేయడం జరుగుతుందని అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు.పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు.డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు.పరీక్షార్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు.అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### టి.టి.యు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కొండికొప్పుల రవి

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల డిసెంబర్ 13**

సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పే స్కేల్ ను వెంటనే ప్రకటించాలని టి.టి.యు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కొండికొప్పుల రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం రోజున సమగ్ర శిక్ష ఉద్యోగులు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి టి.టి.యు తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా కొండికొప్పుల రవి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన పే స్కేల్, జీవిత భీమా , హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారికి పే స్కేల్ ప్రకటించి అందిస్తే వారు ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వానికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్యనిర్వహణలో అంకితభావంతో పాల్గొంటారని పేర్కొన్నారు.సమ్మె శిబిరాన్ని టి.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి తడుకల సురేష్, చిరంజీవి తదితరులు సందర్శించి సంపూర్ణ మద్దతును తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



## సఫాయి కార్మికుల సమస్యలపై డిసెంబర్ 17 న చలో హైదరాబాద్

**ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల డిసెంబర్ 13**



రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 17న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు మల్యాల నరసయ్య పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ జిల్లా గ్రామపంచాయతీ సఫయి కార్మికులకు వేతనాలు పెంచాలని జీవో 51 సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేసి పాత కేటగిరీ కొనసాగించి జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరుతూ డిసెంబర్ 17 న రాష్ట్ర పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద మహా ధర్నాకు పిలుపు ఇచ్చారు.గత ఐదు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ పేరుతో గత ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు కనీస వేతనం చెల్లించకుండా పీఆర్సీలో చేర్చకుండా శ్రమ దోపిడీకి గురిచేశారని 2023 సమ్మె సందర్భంగా అప్పటి కాంగ్రెస్ నాయకులు ( నేటి ఎం ఎల్ ఏ)లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కనీస వేతనం 26 వేలు ఇస్తామని పది లక్షల ఇన్సురెన్స్ సౌకర్యం కల్పిస్తామని నిత్యం మురుగులో పనిచేస్తారు కాబట్టి అనారోగ్య సమస్యలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పది లక్షల వరకు ఉచిత కార్పొరేట్ వైద్యం కార్మికుని కుటుంబానికి అందిస్తాం అని వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి పెండింగ్ లేకుండా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రతి నెల ఒకటో తారీఖు వేతనాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం గడిచినా కూడా ఎన్ని సార్లు వినతిపత్రాలు అందించినా ప్రభుత్వం స్పందించకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈనెల 17 వ తేదీన ఇందిరా పార్క్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం నిర్వహించాలని,రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలోని 12 మండలాల నుండి పెద్ద ఎత్తున కార్మికులు హైదరాబాద్ కి తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు వర్కోలు మల్లయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల అవగాహన

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల/ ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 13**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఈరోజు విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల నిరోధకం గురించి,విద్యార్థులకు నైతిక విలువల పెంపు గురించి ,అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకుడు స్టూడెంట్ కౌన్సిలర్ విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడితే మీ బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. తల్లిదండ్రుల కన్న కలలు నెరవేరాలంటే విద్యార్థులు చక్కగా చదివి మంచి మార్కులు తెచ్చుకొని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను, పెద్దలను ,గురువులను, గౌరవిం చినప్పుడే విద్యార్థులకు గౌరవం లభిస్తుందని అన్నారు ప్రతి విద్యార్థి నైతిక విలువలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ వాసర వేణిపరుశరాములు, మాదాసు చంద్రమౌళి ,చెరుకు భూమక్క ,బుట్ట కవిత, గీత,గౌతమి, ప్రవళిక ,సాగర్, తదితరులు పాల్గొన్నారు.



# జహీరాబాద్ పోలీసు స్టేషన్, సబ్-డివిజన్ కార్యాలయం తనిఖీ..

## సస్పెక్ట్, కేడిల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలి. యాక్టివ్ అఫెండర్స్ పై షీట్స్ ఓపెన్ చేయాలి.

## గంజాయి అక్రమ రవాణపై ఉక్కు పాదం మోపాలి. అలవాటు పడిన నేరస్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలి.

## జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసుల పని తీరు బాగుంది.: జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్



**సంగారెడ్డి ప్రజాతీర్పు ప్రతినిధి**

జహీరాబాద్ పోలీసు స్టేషన్, డియస్పి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్., జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అనంతరం డియస్పి కలిసి పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. సిబ్బందితో మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితి, నిర్వహించే విధులను గురించి అడిగి తెలుసున్నారు. సిబ్బంది, అధికారులు క్రమ శిక్షణతో ఉండి పూర్తి నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఎన్.బి.డబ్ల్యూ చేధనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఎన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ చేయాలని అన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను చెక్ చేస్తూ.., తగు సలహాలు సూచనలు చేశారు. డౌరీ డెత్, ఎస్సి,ఎస్టీ వంటి సున్నిత కేసులను ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు నూతన చట్టాలను అనుసరిస్తూ క్రైమ్ సీన్ వీడియోగ్రఫీ చేయాలని, నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేస్తూ నిజమైన నేరస్తులకు న్యాయ స్థానం ముందు శిక్ష పడేలా చూడాలని అన్నారు. అదే విధంగా గ్రేవ్ కేసులలో ఇన్స్పెక్టర్లకు తగు సలహాలు, సూచనలు చేస్తూ నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ను త్వరితగతిన పూర్తి చేసే విధంగా యస్.హెచ్.ఒ.లకు గైడ్ చేయాలని డియస్పి సూచించారు. ఓరల్ గా జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసుల పనితీరు బాగుందని వారి సేవలను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో ఒకటని, ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండటం వలన అధిక ట్రాఫిక్ సమస్య ఉందని అన్నారు. ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి అధిక మొత్తంలో సిబ్బందిని కేటాయించడంతో పాటు -ట్రాఫిక్ ఇ-బైక్ లను కూడా కేటాయించడం జరిగింది అన్నారు. ఫూట్ పాత్ పై దుకాణలను ఏర్పాటు చేసి ఇతర వాహనదారులను ఇబ్బందులకు గురిచేయరాదని, అన్నారు. ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండటం వలన ఎక్కువగా గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు అవకాశం ఉంటుందని, తరుచూ వెహికల్ చెకింగ్ చేయడం వలన అక్రమ రవాణాను నియంత్రించవచ్చు అన్నారు. గంజాయి సాగు, అక్రమ రవాణాలో యాక్టివ్ నేరస్తులపై మట్కా నిర్వహకులపై పిడి యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. నాకాబంది వంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం ద్వారా వివిధ రకాల ఆస్తి సంభందిత నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. జిల్లాలో నిషేదిత గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కు పాదం మోపాలన్నారు. జిల్లా సరిహద్దులలో, హైవే లపై హై-రెసల్యూషన్ సిసి కెమెరాలను ఏర్పాటు చేయించాలని, సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలిసింగ్ నిర్వహిస్తూ, 24౫7 ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, భూ సంభందిత చీటింగ్స్ మరియు నూతన చట్టాల గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, జహీరాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంతు, సబ్-డివిజన్ ఎస్ఐ లు తదితరులు ఉన్నారు.



## సీఎం కప్ కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడా పోటీల ముగింపు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి గారు

**మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి).**

బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బడంగ్పేట్ నగర పంచాయతీ మేయర్ చివరింత పారిజాత నర్సింహారెడ్డి.ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో నైపుణ్యం ఉన్న విద్యార్థులను తయారు చేసే దిశగా ఈ యొక్క కార్యక్రమాన్ని సీఎం గారు చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయిలో మనకు గుర్తింపు లభించేందుకు క్రీడలు సహకరిస్తాయని అన్నారు. మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా కూడా విద్యార్థిని, విద్యార్థులు దృఢంగా ఉంటారని క్రీడల పోటీల ద్వారా ప్రతిభను వెలికి తీసి వారికి శిక్షణ తీసుకొని రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి.సరస్వతి, ఎంఈవో కృష్ణయ్య, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, నాయకులు మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, కందాడి శ్రీరామ్ రెడ్డి, గట్టు బాలక్రిష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు రవికాంత్ రెడ్డి, క్యారగారి శ్రీధర్, కుమార్, వెంకటేష్, నర్సింగ్, శ్రీశైలం ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్య స్వామికి ఫలపంచామృతాభిషేకం

**( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 13 )**

కృతికా నక్షత్రం పురస్కరించుకుని శుక్రవారం కరీంనగర్ మండలం నగునూర్ లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలోని ఉమాసుతుడైన శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు విశేష అభిషేకం ఫల పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారలకు నూతన వస్త్రాలంకరణ చేసి విశేష హారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతితోపాటు భక్తులు పాల్గోన్నారు.

## ఎల్లారెడ్డిపేట కేసీఆర్ కాలనీలో చోరీ

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 13**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట కేసీఆర్ కాలనీలో శుక్రవారం సాయంత్రం తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు పడగా కొంత నగదు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపాడు. బాధితుని వివరాల మేరకు పోర్షన్ లో ఉంటున్న సికిందర్ అనే వ్యక్తి శుక్రవారం ఇల్లుకు తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్ళాడు. సాయంత్రం ఏడు గంటలకు అతని కుమారుడు సమీర్ వచ్చి ఇంటి తలుపులు తీసి ఇంట్లో చూడగా బీరువా తాళం పగలగొట్టి అందులో 10 వేల రూపాయలు నగదు దోచుకెళ్లినట్లు గుర్తించాడు. ఇట్టి విషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వేలిముద్రలు పలు ఆధారాలు సేకరిస్తున్నారు.

## షటిల్ బ్యాట్మెంటన్ అకాడమీ ఏర్పాటు చేస్తా

### బ్యాట్మెంటన్ క్రీడాకారుడు భగవాన్ రెడ్డి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 13 )**

మూడు దశాబ్దాలుగా షటిల్ బ్యాట్మెంటన్ రంగానికి విశేష సేవలందిస్తూ వచ్చిన వి.భగవాన్ రెడ్డి వచ్చే జనవరి నుండి షటిల్ బ్యాట్మెంటన్ అకాడమీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ అకాడమీ ద్వారా యువతకు శిక్షణ ఇవ్వడమే కాకుండా, టోర్నమెంట్లు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న షటిల్ టోర్నమెంట్ విజేతలకు శుక్రవారం తన జన్మదినోత్సవ సందర్భంగా స్వంత ఖర్చులతో షీల్డులు బహుకరించారు. షటిల్ బ్యాట్మెంటన్ క్రీడాకారునిగా, అనేక టోర్నీలు నిర్వహించిన వ్యక్తిగా, ఆయన సేవలను గుర్తించిన టోర్నమెంట్ నిర్వాహకులు భగవాన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని స్టేడియం ఆవరణలో ఘనంగా నిర్వహించి సత్కరించారు. వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు గసిగంటి జనార్దన్ రెడ్డి,తుమ్మల రమేష్ రెడ్డి,మట్ట ప్రభాకర్ రెడ్డి, గుంటపల్లి స్వామి తదితరులు షటిల్ బ్యాట్మెంటన్ రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం జడ్పీ క్వాటర్స్ లో సీనియర్ సిటిజన్స్ డేకేర్ సెంటర్ ఆధ్వర్యంలో భగవాన్ రెడ్డి దంపతులను వందమందికిపైగా సీనియర్ సిటిజెన్లు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి డేకేర్ సెంటర్ అభివృద్ధికి తనవంతుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సెంటర్ కార్యదర్శి కేశవ రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో భగవాన్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ సంఘం బాధ్యులు కేశవరెడ్డి, సత్యనారాయణ, వి రామేషం, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మోసం.అంజయ్య, ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్ల ఫెడరేషన్ నేషనల్ సెక్రెటరీ వైయస్ శర్మ, రిటైర్డ్ ప్రిన్సిపల్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 13)**



చిరకాలంగా పెండింగ్లో ఉన్న తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్( ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలేబర్ ఆఫీస్ మంకమ్మ తోట ముందు ధర్నా చేశారు. అనంతరం పెండింగ్ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కటికిరెడ్డి బుచ్చన్న యాదవ్ , ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్యలు మాట్లాడుతూ పెండింగు పైళ్ల డబ్బులను వెంటనే చెల్లించాలని ఆన్లైన్ సర్వీసెస్ డేటా ఎనిమిదో నెల తొమ్మిదో నెలలో అప్లై చేసినటువంటి క్లెయిమ్స్ తిరిగి చేయాలని విజ్ఞప్తి చేశారు. రెన్యువల్ ల్యాప్స్ అయినవారు ఆందోళన చెందుతున్నందున తక్షణమే అందరికీ వచ్చేట్లుగా చర్యలు తీసుకోవాలని కోరారు. బోర్డులో యూనియన్ నుండి ఇద్దరిని సభ్యులుగా తీసుకోవాలని, మెడికల్ టెస్టుల పేరుతో దాదాపు 2200 ఒక సభ్యునికి వద్ద డబ్బులు తీసుకోవడం రద్దు చేసికార్మికుల డబ్బును తిరిగి వసూలు చేయాలని అన్నారు. వెంటనే ఈ పద్ధతిని నిలుపుదల చేయాలని సెస్ 2% వసూలు చేయాలని కోరారు. అలాగే 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5000 ఇవ్వాలని కోరారు. నిరుపేద కార్మికులకు పనిముట్లతో సహాయ సహకారాలు అందించి లోన్ సౌకర్యం సబ్సిడీతో ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిరుపేదలకు ఇవ్వాలని లేబర్ ఆఫీస్ ఖాళీలను భర్తీ చేయాలని ఆధార్ అప్డేట్ ఇతర సమస్యలను ఏఎల్ఓ లకే పూర్తి అధికారం ఇవ్వాలని వారుకోరారు. ఓబీసీ డబ్ల్యూ కార్డు నమోదు అయిన సంవత్సరం కాకుండా నమోదు అయిన తేదీ రోజు నుండే పథకాలు అమలు చేయాలని, కేంద్ర కార్మిక చట్టాల్లో ఉన్న పెన్షన్, స్కాలర్షిప్,ఇండ్లు పనిముట్ల లోలను కార్మికులకు వెంటనే ఇవ్వాలని, నిర్మాణ కార్మికుల ఆరోగ్య పరీక్షల కోసం ఖర్చు చేసిన సేస్ నిధులను దుబారా పై విచారణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జిల్లా నాయకులు పిట్టల రామస్వామి, గోదారి లక్ష్మణ్, తిరుపతి,కులాని తిరుపతి, ఎండి రజాక్, ఎండిఏ బాస్, శనిగరం నరేష్, గామినేని సత్యం, రమేష్,లక్ష్మణ్ యాదవ్, కత్తి రాములు, ఎల్లయ్య,నలువాల సమ్మయ్య, సందెల శ్రవణ్, అంజయ్యలి తదితరులు పాల్గొన్నారు.

## వజ్రా వాహనం సేవలను వినియోగించుకోవాలి

### జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్

**సంగారెడ్డి ప్రజాతీర్పు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా ఎఆర్ హెడ్ క్వార్టర్స్ నందు కొత్తగా నియామకమైన ఎఆర్ సిబ్బందితో బాంబ్ డిస్పోజల్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాంబ్ డిస్పోజల్ టీం నందు విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని రకాల సెక్యూరిటీ విధుల గురించి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, సిబ్బంది ప్రతి ఒక్కరూ అన్ని రకాల విధుల గురించి తెలుసుకొని ఉండాలని అన్నారు. విఐపి ఎలాంటి కార్యకలాపాలను చేయాలన్నా ముందస్తుగా బాంబ్ డిస్పోజల్ టీం విఐపి వెళ్ళే మార్గాని, ప్రసంగించవలసిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతనే విఐపి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని, అంతటి ప్రాధాన్యత కలిగిన విధులు నిర్వహించే బి.డి టీం సిబ్బంది అన్ని రకాల భద్రతపరమైన విధులను గురించి తెలుసుకోవలసిన అవసరం ఎంతగానో ఉందని అన్నారు. విఐపి వద్దకు వెళ్ళే ప్రతి వ్యక్తిని ఏవిధంగా చెక్ చేయాలని, చెక్కింగ్ కు వినియోగించే పరికరాల గురించి క్లుప్తంగా వివరించడం జరుగతుంది అన్నారు. అదే విధంగా వజ్రా వాహనాన్ని ఎలాంటి సందర్భాలలో వినియోగించాలి, వజ్రా వాహణాన్ని ఉపయోగించి స్మోక్ గ్రనేట్స్, రబ్బరు బుల్లెట్స్ ఏ విధంగా ఫైర్ చేయాలని ఎస్పీ స్వయంగా ఫైర్ చేసి చూపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, డానియోల్, ఆర్ఎస్ఐ మురళిదర్, ట్రైనర్ నారాయణ్ రావ్ బాంబ్ డిస్పోజల్ టీం సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ప్రతీక, తనుజకు చోటు

### వెస్టిండీస్‌తో సిరీస్‌లకు టీమ్‌ఇండియా ఎంపిక



స్వదేశం వేదికగా వెస్టిండీస్‌తో జరిగే టీ20, వన్డే సిరీస్‌ల కోసం బీసీసీఐ శుక్రవారం భారత మహిళల క్రికెట్ జట్లను ప్రకటించింది. ఈనెల 15 నుంచి మొదలయ్యే టీ20 సిరీస్‌తో పాటు వన్డే సిరీస్‌కు వేర్వేరు జట్లను ఎంపిక చేసింది. దేశవాళీలో రాణిస్తున్న ప్రతీక రావల్, తనూజ కన్వర్‌కు తొలిసారి వన్డే జట్టులో చోటు దక్కగా, ఆల్‌రౌండర్ రాఘ్వి బిస్త్ టీ20 జట్టుకు మొదటిసారి ఎంపికైంది. స్టార్ ఓపెనర్ షెఫాలీవర్మ రెండు జట్లలో చోటు దక్కకపోగా, గాయాల కారణంగా యస్తికా భాటియా, శ్రేయాంక పాటిల్, ప్రియా పునియా దూరమయ్యారు.

## అన్వయ్ ద్రవిడ్ అదుర్స్

### జార్ఖండ్‌పై అజేయ సెంచరీ

### విజయ్ మర్చంట్ టోర్నీ



భారత క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్ తనయుడు అన్వయ్ అదరగొడుతున్నాడు. తండ్రికి తగ్గ తనయుడని నిరూపిస్తూ విజయ్ మర్చంట్ ట్రోఫీలో జార?ండ్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో కర్నాటక తరపున బరిలోకి దిగిన అన్వయ్(153 బంతుల్లో 100 నాటౌట్, 10ఫోర్లు, 2సిక్స్‌లు) అజేయ సెంచరీతో కదంతొక్కాడు. అన్వయ్ విజృంభణతో కర్నాటక 123.3 ఓవర్లలో 441/4 స్కోరు చేసింది. ఈ క్రమంలో మూడో వికెట్‌కు అనిరుధ్(76)తో కలిసి అన్వయ్ 167 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టు భారీ స్కోరుకు కారణమయ్యాడు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన జార?ండ్ 128.4 ఓవర్లలో 387 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో కర్నాటక మూడు పాయింట్లు ఖాతాలో వేసుకుంది. గతేడాది కూడా కర్నాటక అండర్-14 టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అన్వయ్ అజేయ డబుల్ సెంచరీతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

# బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్.. గబ్బా టెస్ట్‌కు ఆస్ట్రేలియా జట్టు ఇదే..




ఐదు టెస్ట్ మ్యాచుల సిరీస్‌లో భాగంగా భారత్ ఆస్ట్రేలియా మధ్య శనివారం మూడో టెస్ట్ జరుగనున్నది. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా జరిగే మ్యాచ్ కోసం క్రికెట్ ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. రెండు టెస్ట్‌కు గాయం కారణంగా దూరమైన జోష్ హేజిల్‌వుడ్ మళ్లీ తిరిగి జట్టులోకి వచ్చాడు. హేజిల్‌వుడ్‌ను జట్టులోకి తీసుకోవడంతో స్కాట్ బోలాండ్‌ను పక్కన పెట్టింది. అడిలైడ్ డే-నైట్ టెస్టులో హేజిల్‌వుడ్ స్థానంలో బోలాండ్‌కు తుది జట్టులో స్థానం కల్పించిన విషయం తెలిసిందే. కెప్టెన్ పాట్ కమిన్స్ మాట్లాడుతూ బోలాండ్ అడిలైడ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడని గుర్తు చేశారు. గబ్బా టెస్ట్‌కు ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీ, మార్నస్ లాబుషాగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హేజిల్‌వుడ్‌ను క్రికెట్ ఆస్ట్రేలియా ఎంపిక చేసింది. దురదృష్టవశాత్తు అతను గత 18 నెలల్లో బెంచ్‌పైనే ఎక్కువ సమయం గడిపాడని పేర్కొన్నారు. తుదిజట్టులో స్థానం దొరికినప్పుడల్లా రాణించాడన్నాడు. ఎంసీజీలో నాల్గో టెస్ట్‌కు అతను ఆడే అవకాశం ఉందని చెప్పాడు. శనివారం ప్రారంభమయ్యే టెస్ట్ సందర్భంగా క్యూరేటర్ డేవిడ్ సాండూర్‌స్కీ మాట్లాడుతూ మ్యాచ్ కోసం భిన్నమైన పిచ్‌ను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. సాధారణంగా సీజన్ ప్రారంభంలో పిచ్‌లు కొంచెం కొత్తగా ఉంటాయని.. అదే సమయంలో ఎక్కువ వేగం, బౌన్స్ కలిగి ఉంటాయన్నారు. సాధారణంగా ప్రతిసారీ ఇలాంటి పిచ్‌నే సిద్ధం చేస్తామన్నారు. ఇక్కడి పిచ్‌పై వేగంతో పాటు బౌన్స్‌ను రాబట్టవచ్చని పేర్కొన్నారు. గబ్బాకు మంచి చరిత్రే ఉన్నది. పేస్, బౌన్స్‌కు స్వర్గధామం కాగా.. పిచ్‌పై బ్యాటింగ్ చేయాలంటే ఆసిస్ ప్లేయర్లు సైతం జంకుతారు. ఈ పిచ్‌పై ఎన్నో లో-స్కోరింగ్ మ్యాచులు నమోదైయ్యాయి. ఇప్పటి వరకు గబ్బా వేదిక టీమిండియా ఏడు టెస్ట్‌లు ఆడింది. ఇందులో ఐదింట ఓడిపోగా.. ఒక్కసారి విజయాన్ని నమోదు చేసింది. మరో టెస్ట్ డ్రాగా ముగిసింది. 2021లో జరిగిన మ్యాచ్‌లో మాత్రమే ఆస్ట్రేలియాను భారత జట్టు ఓడించింది.

## బోలాండ్ ఔట్.. మళ్లీ జట్టులోకి హేజిల్‌వుడ్

భారత్‌తో జరిగే మూడవ టెస్టుకు చెందిన తుది జట్టును ఇవాళ ఆస్ట్రేలియా ప్రకటించింది. అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్టులో ఆడిన ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోలాండ్‌ను పక్కనపెట్టేశారు. మూడవ టెస్టుకు బోలాండ్ స్థానంలో తిరిగి హేజిల్‌వుడ్(%ఝఓశ్రీవషశీశీ‌స%)ను తీసుకున్నారు. ఫస్ట్ టెస్టులో ఆడిన హేజిల్‌వుడ్.. వెన్ను గాయం వల్ల రెండో టెస్టుకు దూరం అయ్యాడు. బ్రిస్బేన్ టెస్టులో హేజిల్‌వుడ్ రాణిస్తాడని ఆసీస్ కెప్టెన్ కమ్మిన్స్ తెలిపాడు. గాయం తీవ్రం కావొద్దు అన్న కారణంతోనే.. హేజిల్‌వుడ్‌ను రెండో టెస్టులో ఆడించలేదని కమ్మిన్స్ పేర్కొన్నాడు. రెండో టెస్టులో బోలాండ్ అయిదు వికెట్లు తీసుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో అతను కోహ్లిని ఔట్ చేసిన విషయం తెలిసిందే.

## గుకేశ్‌కు 5 కోట్ల నజరానా

### తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రకటన



ప్రతిష్ఠాత్మక చెస్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో టైటిల్ విజేతగా నిలిచిన యువ ప్లేయర్ దొమ్మరాజు గుకేశ్ ప్రదర్శనకు తగిన గుర్తింపు లభిస్తున్నది. టోర్నీ సుదీర్ఘ ప్రస్థానంలో విజేతగా నిలిచిన అతి పిన్న వయసు ప్లేయర్‌గా నిలిచిన గుకేశ్ సొంత రాష్ట్రం తమిళనాడు భారీ నజరానా ప్రకటించింది. ప్రపంచ చెస్ విజేతగా నిలిచిన గుకేశ్‌కు 5 కోట్ల నగదు ప్రోత్సాహకం ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని సీఎం స్టాలిన్ అధికారిక ఎక్స్‌లో పేర్కొన్నారు. దేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేలా రాణించిన గుకేశ్ భవిష్యత్‌లోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. చెస్ ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ దక్కిం చుకున్న గుకేశ్ తమవాడంటే తమ వాడని అటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు వాదించు కుంటున్నాయి. ఏపీలోని చిత్తూరు జిల్లా మూల లున్నా..గుకేశ్ పుట్టి, పెరిగింది చెన్నైలో. గుకేశ్ తల్లిదండ్రులు ఇద్దరు కూడా వైద్యులు. అయితే గుకేశ్ చిరస్మరణీయ విజయం నేపథ్యంలో ఏపీ, తమిళనాడుకు చెందిన ఇద్దరు సీఎంలు తామ వాడేనంటూ ఎక్స్‌లో పోటీపడి సందేశాలు రాసుకురావడం చర్చనీయాంశంగా మారింది.

## నేడు చాంపియన్స్ ట్రోఫీ భవితవ్యం



చాంపియన్స్ ట్రోఫీ భవితవ్యం శనివారం తేలనుంది. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న సందిగ్ధతకు ఫుల్‌స్టాప్ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. చాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్‌పై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) చీఫ్ మోహిసిన్ నక్వీతో ఐసీసీ చైర్మన్ జై షా చర్చలు జరిపే అవకాశముంది. భద్రతా కారణాల రీత్యా పాకిస్థాన్‌లో వెళ్లేందుకు ససేమిరా అంటున్న భారత్..తటస్థ వేదికపై ఆడేందుకు సై అంటున్నది.చాంపియన్స్ ట్రోఫీలో హైబ్రిడ్ మోడల్ ఉంటుందా అన్నది తేలనుంది.



## మాస్ స్టెప్పులతో రచ్చ రచ్చ చేసిన సూపర్ స్టార్

మామూలుగానే రజినీ సినిమా సెట్స్‌పై ఉన్నపుడే అప్‌డేట్స్ ఇవ్వండి మహాప్రభో అంటూ మేకర్స్‌ను కోరుతుంటారు ఫ్యాన్స్. అలాంటిది ఆయన బర్త్ డే వచ్చిందంటే వదులుతారా..? అసలు అప్‌డేట్ ఇవ్వకుంటే డైరెక్టర్‌ను బతకనిస్తారా చెప్పండి..? అందుకే లోకేష్ కనకరాజ్ ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ పెట్టేసాడు. అలాగే జైలర్ 2 ముచ్చట్లూ వచ్చాయి. మరి అవన్నీ చూద్దామా..? ఆహా.. ఎన్ని రోజులైందో కదా రజినీకాంత్ ఇలా మాస్ స్టెప్పులేసి..! జైలర్ తర్వాత మరోసారి ట్రాక్ తప్పారు సూపర్ స్టార్. భారీ అంచనాలతో వచ్చిన వేట్టయన్ నిరాశ పరచడం.. ఆ మధ్య కూతురు కోసం నటించిన లాల్ సలామ్ డిజాస్టర్ కావడంతో.. ఫ్యాన్స్ ఆశలన్నీ కూలీపైనే ఉన్నాయిప్పుడు. డిసెంబర్ 12న రజినీకాంత్ బర్త్ డే సందర్భంగా సాంగ్ టీజర్ విడుదల చేసారు మేకర్స్. అందులో తనదైన స్టెప్పులతో కేక పుట్టించారు రజినీ. కూలీలో రజినీ మాత్రమే కాదు.. నాగార్జున, ఉపేంద్రతో పాటు అమీర్ ఖాన్ కూడా నటిస్తున్నారు. తాజాగా ఈ స్క్రిప్ట్ వర్క్ చివరిదశకు వచ్చింది. అన్నీ కుదిర్తే మార్చ్ 2025 నుంచి జైలర్ 2 సెట్స్‌లో జాయిన్ కానున్నారు రజినీ. మొత్తానికి బర్త్ డే రోజు ఫ్యాన్స్‌కు మంచి ట్రీట్ ఇచ్చారు సూపర్ స్టార్.



## 'ఒక్కరినే బాధ్యుడిని చేస్తారా? అల్లు అర్జున్‌కు అండగా న్యాచురల్ స్టార్ నాని

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున ను అరెస్టు చేయడంపై పలువురు సినీ నటులు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. తాజాగా ఇదే విషయమై న్యాచురల్ స్టార్ నాని సంచలన ట్వీట్ చేశారు. అల్లు అర్జున్ అరెస్టుపై న్యాచురల్ స్టార్ నాని ఘాటుగా స్పందించారు. ఇలాంటి కేసుల్లో ఒక్కరినే బాధ్యుడిని చేస్తారా? అంటూ ట్విట్టర్ వేదికగా మండి పడ్డాడు. గవర్నమెంట్ అథారిటీస్, పోలీసులు.. మీడియా షో, సినిమా వాళ్లపై చూపించే బాధ్యత కామన్ సిటిజన్స్ పై కూడా చూపిస్తే బాగుంటుంది. మనం మంచి సమాజంలో బతుకుతున్నాం. ఇలాంటి ఘటన జరగడం నిజంగా బాధాకరం. ఇది ఒక ఉదాహరణగా తీసుకొని ఇకపై మరింత జాగ్రత్తగా ఉండాలి.. ఇంకొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.. మరోసారి ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూడాలి . ఇక్కడ తప్పు మన అందరిదీ ఉంది. ఒక్కరి మీద నెట్టడం సమంజసం కాదు' అని ట్విట్టర్ లో రాసుకొచ్చారు నాని.



## సంబరాల ఏటిగట్టుపై రక్తంతో సంతకం

చూస్తున్నారుగా సాయి ధరమ్ తేజ్ కొత్త సినిమా టీజర్..! గ్యాప్ తీసుకున్నా పర్లేదు కానీ ఈ సారి చేసే కొడితే రీ సౌండ్ సౌత్‌లో కాదు నార్త్‌లో రావాలని పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారు తేజ్. దీని ఫలితమే సంబరాల యేటిగట్టు సినిమా. ముందు నుంచి %బాణు%18పై చర్చ భారీగా జరుగుతుంది.. టీజర్ చూసాక ఇది మరింత ఎక్కువైంది. ప్రతీ హీరో కెరీర్‌లో ఒక్క సినిమా ఉంటుంది.. దాని కోసం ప్రాణం పెడుతుంటారు. చరణ్‌కు ప్రభాస్‌కు బాహుబలి.. బన్నీకి పుష్ప.. తనకు సంబరాల యేటిగట్టు అని ఫిక్సైపోయారు తేజ్. సిక్స్ ప్యాక్ బాడీ.. చేతిలో ఆ కత్తి.. యేరులై పారుతున్న రక్తం.. ఇవన్నీ చూసాక యేటిగట్టు మామూలుగా ఉండదని అర్థమవుతుంది. రామ్ చరణ్ ముఖ్య అతిథిగా ఈ టీజర్ లాంఛ్ జరిగింది. జార్జ్ రెడ్డి సినిమాకి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసిన రోహిత్ సంబరాల యేటిగట్టుతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. దసరాకు నాని ఎలాగైతే శ్రీకాంత్ ఓదెలను నమ్మారో.. అలాగే రోహిత్‌ను నమ్మారు తేజ్. టీజర్‌లో ఆ కష్టం కనిపిస్తుంది. సెప్టెంబర్ 25, 2025న అఖండ 2తో పోటీ పడబోతుంది సంబరాల యేటిగట్టు. మొత్తానికి చూడాలిక.. ఈ సినిమాతో తేజ్ పాన్ ఇండియన్ ఎంట్రీ ఎలా ఉండబోతుందో..?



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020